Capital Information
www.capitalinformation.net
26 Jun 2025 - Page 3

# ONE PERSON ARRESTED FOR SMUGLLING ELEPHANT IVORIES (TUSKS)

## SEIZED TWO ELEPHANT IVORIES AND ONE MOBILE PHONE

**(Capital Information)**

**Hyderabad,** June 25 : The sleuths of Special Operations Team, LB Nagar Zone, Rachakonda along with Forest Range Officials, Hayath Nagar, Ranga Reddy District apprehended one accused who is trying to sell the Elephant Ivories (Tusks) illegally and seized Two Elephant Ivories and one Mobile Phone from his possession.

The details of the accused person : 1 : Rekulakunta Prasad, S/o Venkata Ramana, Age: 32 Yrs, Occ: Driver, R/o Beside road of Ramayalam, Rajula Colony, Rayachoti, Annamaiah Dist, Andhara Pradesh, N/o Eguva Kothapally, Yandapalle, Rayachoti, Annamaiah Dist, Andhara Pradesh.

Seized Property : 1. Elephant Ivories: 2 No's – Weight: 5.62 KGs (Worth Three Crore Rupees in International Market) , 2. Mobile Phone – 01.




The accused person Rekulakunta Prasad is resident of Rayachoti, Andhra Pradesh and habituated for bad vices, used to earning easy money by doing illegal activities. Previously he was involved in a Red Sanders logs smuggling case by RSASTF (Red Sanders Anti-Smuggling Task Force) PS, Tirupathi Dist. (A.P) and was lodged in Thirupathi sub-Jail in the month of February 2025. Another accused Lokeshwar Reddy was also arrested in Red Sanders logs smuggling case by the above Task Force police and lodged in the same Jail, where both of them became acquainted during their stay in Jail.

After releasing from the jail, both the accused persons hatched a plan to sell Elephant Ivories for wrongful and huge profits. As per their plan Lokeshwar Reddy went to Sheshachalam Forest of Thirupathi Dist, Andhra Pradesh and procured (2) No's of Elephant Ivories from Yanadula Tribals. After getting the Elephant Ivories, he informed the same to Prasad to sell at Hyderabad for excessive amount. Accordingly, they both boarded a private travel bus along with illegally gained Elephant Ivories and today on 25.06.2025 morning hours, reached LB Nagar, Hyderabad to sell the above two Elephant Ivories to prospective buyers.



On tip of information SOT LB Nagar team along with Hayath Nagar Forest officials apprehended accused Rekulakunta Prasad and seized (2) No's of Elephant Ivories and other incriminating material from his possession. Another accused Lokeshwar Reddy fled away from the spot. Efforts are underway to trace and apprehend the absconding accused Lokeshwar Reddy. The past criminal history of the arrested individual is also being verified.

The proactive efforts of the Team of SOT LB Nagar Zone and Hayath Nagar Forest officials led to the successful interception of this smuggling racket, highlighting their continued commitment to combat smuggling activities and ensuring to protect the life of animals which are endangered species, as the Rachakonda police are keep vigil in all the aspects and criminals to curtail illegal activities.

The above arrests were made under the direct supervision of G. Sudheer Babu, IPS., Commissioner of Police, Rachakonda and under the guidance of Md. Shakir Hussain, Addl. DCP, SOT, LB Nagar-Maheshwaram & Sai Prakash, Forest Range Officer, Hayath Nagar, Ranga Reddy dist.

# Elephant Tusk Smuggler Held in LB Nagar

**TPN Correspondent | Hyderabad**

In a major breakthrough, the LB Nagar Zone SOT police, in coordination with Hayathnagar forest officials, arrested Rekulakunta Prasad, a native of Andhra Pradesh, for attempting to smuggle elephant tusks from the Seshachalam forests of Tirupati to Hyderabad. The arrest took place early Wednesday morning in LB Nagar when Prasad was trying to sell two tusks valued at nearly ₹3 crore in the open market.





According to Rachakonda Commissioner of Police Sudheer Babu, Prasad was previously arrested and jailed in a red sandalwood smuggling case. During his time in prison, he came into contact with Lokeshwar Reddy, another accused in a similar case. After their release, the duo decided to engage in illegal wildlife trade as a means of easy profit.

As part of the plan, Lokeshwar Reddy visited the Yanadula tribal community in the Seshachalam forest region, where he managed to acquire elephant tusks at a low cost. He then transported them to Hyderabad using private travel services.

On receiving a tip-off, the LB Nagar SOT team laid a trap and caught Prasad red-handed while attempting to strike a deal. However, Lokeshwar Reddy is currently absconding, and efforts are underway to trace and apprehend him.

Police said the tusks were being sold without any legal permits, which is a serious violation of wildlife protection laws. Smuggling of elephant tusks is a punishable offense under the Wildlife Protection Act, and further investigation is being carried out to trace the source and end-buyers of the tusks.

Authorities have appealed to the public to report any suspicious activities related to wildlife trafficking, assuring strict action against violators. The arrest serves as a stern warning against illegal trade in endangered species and underscores the vigilance of law enforcement in curbing forest and wildlife crimes.

Telangana Today

# Elephant tusks worth Rs 3 cr seized; 1 held

CITY BUREAU
Hyderabad

The Rachakonda Special Operations Team (SOT), along with Forest department officials, nabbed one person on charges of smuggling and attempting to sell elephant tusks.

Two tusks worth Rs 3 crore in the international market were seized at Hayathnagar on Wednesday. The arrested person, R Prasad (32), a driver from Annamaiah district in Andhra Pradesh, was previously involved in a red sanders smuggling case and was arrested by the Red Sanders Anti-Smuggling Task Force in Tirupati. He was jailed in that case in February. According to police, during his stay in Tirupati sub-jail, Prasad befriended Lokeshwar Reddy, also arrested in a red sanders smuggling case and lodged in the same jail. "After being released, the duo plotted to sell elephant tusks," said G Sudheer Babu, Rachakonda Police Commissioner. (SEE PAGE 2)

# Elephant tusks worth Rs 3 cr seized; 1 held

"The duo went to the Seshachalam forest and procured two tusks from local Yanadula tribals to sell in Hyderabad," said G Sudheer Babu. They boarded a private bus with the tusks concealed in their luggage and reached LB Nagar on Wednesday morning. Based on a tip-off, the SOT and Forest department officials apprehended Prasad at Hayathnagar. However, Lokeshwar Reddy managed to flee. The tusks were seized, and efforts are on to trace and arrest Reddy.

# ఏనుగు దంతాల..
# అక్రమ రవాణా

- రూ.3 కోట్ల విలువైన రెండు ఏనుగు దంతాలు స్వాధీనం
- నిందితుల్లో ఒకరు అరెస్ట్.. పరారీలో మరొకరు

తిరుపతి శేషాచలం అడవుల్లో సేకరించిన ఏనుగు దంతాలను హైదరాబాదులో విక్రయించడానికి వస్తున్న నిందితులను ఎల్బీనగర్ ఎస్ఓటీ, హయత్‌నగర్ అటవీశాఖ పోలీసులు కలిసి బుధవారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి 5.62 కిలోల బరువున్న అంతర్జాతీయ మార్కెట్లో రూ.3 కోట్ల విలువైన రెండు ఏనుగు దంతాలు, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించి రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు మీడియాకు వివరించారు.

వివరాలు మెయిన్‌లో..

- నాగోల్, ఆంధ్రప్రభ




పట్టుకున్న ఏనుగు దంతాలను చూపుతున్న సీపీ సుధీర్‌రెడ్డి

# ఏనుగు దంతాల స్మగ్లింగ్ గుట్టురట్టు



- రాయచోటి యువకుడు అరెస్ట్
- పరారీలో మరో నిందితుడు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైంబ్యూరో:** ఏనుగు దంతాలు స్మగ్లింగ్ చేస్తున్న కీలక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటికి చెందిన నిందితుడు రేకులకుంట ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్న ఎస్‌ఓటీ పోలీసులు అతని నుంచి 5.6 కిలోల రెండు ఏనుగు దంతాలను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దంతాల విలువ రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏనుగు దంతాల స్మగ్లింగ్ జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న ఎస్‌వోటీ, ఫారెస్ట్ అధికారుల జాయింట్ ఆపరేషన్‌లో నిందితుడిని పట్టుకున్నారు. కాగా నిందితుడిని విచారించగా తిరుపతి శేషాచలం పారెస్టు నుంచి ఏనుగు దంతాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు అంగీకరించాడు. అంతేకాకుండా గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసినట్లు తెలిపాడు.

### బస్సులో స్మగ్లింగ్

ఏనుగు దంతాలను ప్రైవేట్ బస్సులలో ఒక పెట్టెలో పెట్టి స్మగ్లింగ్ చేస్తున్నట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరించారు. నిందితుని రెండు ఏనుగు దంతాలను స్వాధీనం చేసుకున్నమని అవి ఒరిజినల్ దంతాలా కాదా అని ఫారెస్ట్ వాళ్ళతో చెక్ చేయించామన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏపీకి చెందిన ప్రసాద్, లోకేశ్వర్ రెడ్డి ఈ దందాను కొనసాగిస్తున్నారని, ఈ కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. నిందితులు కేజీ ఏనుగు దంతాన్ని రూ. 50 నుంచి 60 లక్షల వరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ప్రస్తుతం ఈ కేసులో నిందితుడు ప్రసాద్‌ను అరెస్ట్ చేశామని మరో నిందితుడు లోకేశ్వర్ రెడ్డి పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులిద్దరూ గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో జైల్లో ఉన్న సమయంలో వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలో నింది తులు బెయిల్‌పై జైలు నుంచి విడుదల అయ్యాక ఏనుగు దంతాల స్మగ్లింగ్ చేస్తున్నా రని సీపీ వివరించారు. కాగా ఏనుగు దంతాలను హైదరాబాద్‌కు ఎవరు తీసుకురమ్మన్నారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ముఠా వెనుక మరికొందరు ప్రముఖులు ఉన్నట్లు సమాచారం ఉందని, వారిని అనతికాలంలో విచారించి చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

# రూ.3 కోట్లు విలువైన ఏనుగు దంతాలు స్వాధీనం

## రాచకొండ సీపీ డాక్టర్ సుధీర్ బాబు

**నవతెలంగాణ -హయత్ నగర్**

అంతరాష్ట్ర మార్కెట్‌లో సుమారు మూడు కోట్ల రూపాయాలు విలువ చేసే రెండు ఏనుగు దంతాలను అమ్మేందుకు యత్నించిన వ్యక్తులను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎల్బీనగర్‌లో ఉన్న రాచకొండ సీపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు నిందితుల వివరాలను వెల్లడించారు. అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రేకుల కుంట ప్రసాద్, అతనితో పాటు లోకేశ్వర్ రెడ్డిలు ఎర్రచందనాన్ని స్మగ్లింగ్ చేస్తూ తిరుపతి పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయి జైలు పాలయ్యారు. వారిద్దరూ జైల్లో ఉండగా ఎర్రచందనం ద్వారా వచ్చే డబ్బులు సరిపోవు అని భావించి.. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు కోసం శేషాచలం అడవుల నుండి ఏనుగు దంతాలను సేకరించి వాటిని ప్రయివేట్ బస్సులో హైదరాబాద్‌కు



తీసుకొనివచ్చారు. బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విక్రయించేందుకు ప్రయత్నాలు చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 5. 62కేజీలు సుమారు 3కోట్ల రూపాయలు విలువ గల రెండు ఏనుగు దంతాలు, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత రిమాండ్‌కు తరలించినట్లు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ షాకీర్ హుస్సేన్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఫారెస్ట్ అధికారి సాయి ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుగు దంతాల విక్రయానికి యత్నం

## స్మగ్లర్ అరెస్ట్.. రూ.3 కోట్ల విలువైన దంతాలు స్వాధీనం

**దిశ, సిటీక్రైం :**

హైదరాబాద్‌లో ఏనుగు దంతాలను విక్రయిస్తున్న ముఠా పోలీసులకు పట్టుబడింది. వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాకు చెందిన రేకుల కుంట ప్రసాద్ శేషాచలం అడవుల నుంచి తీసుకువచ్చిన రెండు ఏనుగు దంతాలను హైదరాబాద్‌లో విక్రయిస్తుండగా రాచకొండ ఎస్‌ఓటీ పోలీసులు ఇవాళ అరెస్టు చేశారు. ఈ ఏనుగు దంతాలను రూ.3 కోట్లకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని 5.50 కేజీల బరువు ఉన్న ఏనుగు దంతాలను ఫారెస్ట్ అధికారులతో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఏపీ నుంచి ఏనుగు దంతాలు

## నగరంలో విక్రయించే యత్నం

- ఎర్ర చందనం స్మగ్లర్ అరెస్ట్
- రూ.3 కోట్ల విలువైన దంతాలు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ నుంచి ఏనుగు దంతాలను తెచ్చి నగరంలో విక్రయించే యత్నం చేసిన ఎర్రచందనం స్మగ్లర్‌ను ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ, రంగారెడ్డి అటవీశాఖ అధికారులు కలిసి పట్టుకున్నారు. ఎల్‌బీనగర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాకు చెందిన రేకులకుంట ప్రసాద్ (32) ఎర్రచందనం స్మగ్లర్. ఏప్రిల్‌లో తిరుపతి రెడ్ శాండిల్ ఉడ్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఇతడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఆ సమయంలో జైలులో ఉన్న మరో ఎర్ర చందనం స్మగ్లర్ లోకేశ్వర్ రెడ్డితో అతడికి పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి ఏనుగు దంతాలను అమ్మాలని పథకం వేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత లోకేశ్వర్ రెడ్డి శేషాచలం అటవీ ప్రాంతానికి వెళ్లి, అక్కడ గిరిజనుల నుంచి రెండు ఏనుగు దంతాలను కొనుగోలు చేశాడు. వాటిని విక్రయించేందుకు ఓ పెట్టెలో పెట్టి బస్సులో నగరానికి తీసుకొచ్చారు. ఎల్‌బీనగర్ పరిసరాల్లో ఏనుగు దంతాలను విక్రయించే ప్రయత్నం చేస్తుండగా, పక్కా సమాచారమందుకున్న ఎస్‌ఓటీ, అటవీశాఖ అధికారులు దాడి చేశారు. లోకేశ్వర్‌రెడ్డి పరారు కాగా, ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడి నుంచి 5.62 కిలోల బరువు, రూ.3కోట్ల విలువైన రెండు ఏనుగు దంతాలను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



స్వాధీనం చేసుకున్న ఏనుగు దంతంతో సీపీ సుధీర్‌బాబు

# ప్రైవేట్ బస్సులో ఏనుగు దంతాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

- అంతర్జాతీయ మార్కెట్‌లో దంతాల విలువ రూ.3 కోట్లు



**మన తెలంగాణ/ఎల్బీనగర్:** ప్రైవేట్ బస్సులో ఏనుగు దంతాలు తరలిస్తున్న వ్యక్తిని రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఎల్బీనగర్ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు, ఎల్బీనగర్ ఎస్ఓటీ అదనపు డీసీపీ షకీర్‌హుస్సేన్, హయత్‌నగర్ ఫారెస్టు రేంజ్ అధికారి సాయి ప్రకాష్‌లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏనుగు దంతాల నిందితుని వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాయచోటి ఎగువ కొత్తపల్లి, యేండ్లపల్లి చెందిన రేకులకుంట ప్రసాద్ (32) వృత్తి డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ప్రసాద్ చెడు అలవాట్లుకు బానిసై త్వరగా డబ్బులు ఆర్జించాలని, అక్రమ మార్గాలు ఎంచుకున్నాడు.



ప్రసాద్ ఫిబ్రవరి 2025లో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టు అయి తిరుపతి సబ్ జైలుకు వెళ్లాడు. ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో లోకేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి జైలులో ప్రసాద్‌కు పరిచయం జరిగింది. అనంతరం ఇద్దరు జైలు నుంచి వచ్చి అక్రమార్గన ఎంచుకున్నారు. లోకేశ్వర్‌రెడ్డి శేషాచలం అడవిల్లోకి వెళ్లి యేనుంద్ల ట్రైబల్స్ వద్ద రెండు ఏనుగు దంతాలు తీసుకున్నాడు. ఏనుగు దంతాలు తీసుకొని వెంటనే ప్రసాద్‌కు సమాచారం అందించాడు.ఇద్దరి కలిసి ప్రైవేట్ బస్సులో నగరానికి వచ్చి విక్రయించాలని ప్రయత్నించారు. ప్రైవేట్ బస్సులో ఏనుగు దంతాలు తరలిస్తుండగా ఎల్బీనగర్‌లో పట్టుకున్నామని , 5.62 కిలోల ఏనుగు దంతాల విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.3 కోట్లు ఉంటుందని, ఏనుగు దంతాలు , సెల్‌ఫోన్ సీజ్ చేసి నిందితుడు ప్రసాద్ అరెస్టు చేశాం. మరో నిందితుడు లోకేశ్వర్‌రెడ్డి పరారీలో ఉన్నాడు. నిందితులపై వైల్డ్ లైఫ్ యాక్టు క్రింద కేసులు నమోదు చేశామని తెలిపారు.

# ఏనుగు దంతాల విక్రయ యత్నం..

- ఒకరి అరెస్టు.. పరారీలో మరో నిందితుడు
- రూ.3 కోట్ల విలువైన రెండు దంతాల స్వాధీనం

ఈనాడు, హైదరాబాద్: మూడు కోట్ల రూపాయల విలువైన రెండు ఏనుగు దంతాలను విక్రయించే యత్నాన్ని రాచకొండ పోలీసులు అడ్డుకున్నారు. ఎల్బీనగర్ ఎస్వోటీ అదనపు డీసీపీ షేక్ హుస్సేన్, ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, రంగారెడ్డి జిల్లా అటవీ అధికారి సాయి ప్రకాశ్‌తో కలిసి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కేసు వివరాలు వెల్లడించారు. ఏపీలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన డ్రైవర్ రేకులకుంట ప్రసాద్(32) చిన్నతనం నుంచే దారి తప్పాడు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ 2025 ఫిబ్రవరిలో తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కి జైలుకెళ్లాడు. ఇదే తరహా కేసులో పట్టుబడి లోకేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి అదే జైలుకెళ్లాడు. అక్కడే వారిద్దరికి పరిచయం పెరిగింది. జైలు నుంచి విడుదలైన ఇద్దరూ ఏనుగు దంతాలు స్మగ్లింగ్ చేయాలని పథకం వేశారు. లోకేశ్వర్‌రెడ్డి శేషాచలం అడవులలో స్థానికుల సాయంతో రెండు ఏనుగు దంతాలు సంపాదించాడు. ఈ విషయం ప్రసాద్‌కు చెప్పాడు. వాటిని వారు హైదరాబాద్‌లో విక్రయించాలని నిర్ణయించారు. ప్రైవేటు బస్సులో ఇద్దరూ మంగళవారం తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం తెల్లవారుజామున ఎల్బీనగర్ చేరుకున్నారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్నారని సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య బృందం నిందితులను అదుపులోకి తీసుకోవడానికి వెళ్లగా.. అప్పటికే లోకేశ్వర్‌రెడ్డి పరారయ్యాడు. ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా ఏనుగు దంతాలు బయటపడ్డాయి. అతడిని అరెస్టు చేశారు. లోకేశ్వర్‌రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు.



ఏనుగు దంతం చూపిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు. చిత్రంలో ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య

# రూ.3 కోట్ల విలువైన
# ఏనుగు దంతాల విక్రయానికి యత్నం

(మొదటిపేజీ తరువాయి)

పంపించారు. జైల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ అరెస్టయిన మరో నిందితుడు లోకేశ్వర్‌రెడ్డి పరిచయమయ్యాడు. జైల్లో ఉన్న సమయంలో ఇద్దరు వివిధ విషయాలపై మాట్లాడుకొని ఏనుగు దంతాలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందని, వాటిని అడవుల్లో సేకరించి, హైదరాబాద్ వంటి నగరాల్లో ఎక్కువ ధరకు విక్రయించాలని ప్లాన్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తరువాత లోకేశ్వర్‌రెడ్డి శేషాచలం అడవుల్లోని యానదుల గిరిజనుల నుంచి రెండు ఏనుగు దంతాలు సేకరించాడు. వాటిని తీసుకొని ప్రసాద్‌తో కలిసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు వచ్చారు. ఎల్బీనగర్ ప్రాంతంలో రెండు ఏనుగు దంతాలు విక్రయించేందుకు కొనుగోలుదారుల కోసం ప్రయత్నిస్తున్నారు. ఇంతలో ఎల్బీనగర్ ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య బృందానికి సమాచారం రావడంతో హయత్‌నగర్ అటవీశాఖ అధికారులతో కలిసి ప్రసాద్‌ను పట్టుకొని అతడి వద్ద నుంచి రెండు ఏనుగు దంతాలు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు లోకేశ్వర్‌రెడ్డి పోలీసులను చూసి అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న 5.62 కిలోల రెండు ఏనుగు దంతాల విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్లలో ఉంటుందని తెలిపారు.




# రూ.3 కోట్ల విలువైన ఏనుగు దంతాల విక్రయానికి యత్నం

## ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్.. పరారీలో మరో నిందితుడు

సిటీబ్యూరో, జూన్ 25 (నమస్తే తెలంగాణ): శేషాచలం అడవుల్లో నుంచి ఏనుగు దంతాలు తెచ్చి హైదరాబాద్‌లో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఎర్ర చందనం స్మగ్లర్‌ను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 3 కోట్ల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. బుధవారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా, రాయచోటికి చెందిన రేకుల కుంట ప్రసాద్ చెడు అలవాట్లకు బానిసయ్యాడు. ఈజీ మనీ కోసం శేషాచలం అడవుల్లో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తూ అక్కడి టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడడంతో తిరుపతి జైలుకు మిగతా IIవ పేజీలో



# ఏనుగు దంతాల సీజ్

- శేషాచలం అడవుల నుంచి హైదరాబాద్‌కు ఏనుగు దంతాలు
- స్మగ్లర్లలో ఒకరి అరెస్ట్.. మరొకరు పరారీ
- పట్టుబడిన దంతాల విలువ రూ.3 కోట్లు

**తెలంగాణ బ్యూరో, స్వేచ్ఛ:**

చెడు అలవాట్లకు బానిసలై, జల్సాలు తీర్చుకోవడానికి ఇద్దరు వ్యక్తులు అడ్డదారులు తొక్కారు. ఈ క్రమంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తూ దొరికిపోయి జైలు పాలయ్యారు. బెయిల్ మీద విడుదలై బయటకు రాగానే ఏనుగు దంతాలను సేకరించి వాటిని అమ్మడానికి హైదరాబాద్ వచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్బీనగర్ ఎస్వోటీ అధికారులు హయత్ నగర్ రేంజ్ అటవీ అధికారులతో కలిసి ఇద్దరిలో ఒకరిని అరెస్ట్ చేశారు. అతని నుంచి అంతర్జాతీయ మార్కెట్‌లో 3 కోట్ల రూపాయల విలువ చేసే రెండు ఏనుగు దంతాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఎల్బీనగర్ ఎస్వోటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, రంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రకాశ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు.

**జైలులో ఇద్దరికీ పరిచయం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన రేకులకుంట ప్రసాద్ (32) వృత్తిరీత్యా డ్రైవర్ . దురలవాట్లకు బానిసైన ప్రసాద్ చేస్తున్న పని ద్వారా ఆశించిన డబ్బు రాకపోతుండడంతో ఎర్ర చందనం దుంగలను స్మగ్లింగ్ చేయడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో తిరుపతి జిల్లా రెడ్ శాండిల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులకు పట్టుబడ్డాడు. అధికారులు కోర్టులో హాజరుపరిచి తిరుపతి సబ్ జైలుకు రిమాండ్ చేశారు. అక్కడ ప్రసాద్‌కు ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులోనే దొరికిపోయిన లోకేశ్వర్ రెడ్డి పరిచయం అయ్యాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరు స్నేహితులైపోయారు. బెయిల్ మీద విడుదలై బయటకు వచ్చిన తరువాత ఈసారి ఏనుగు దంతాలను సేకరించి పెద్ద మొత్తానికి అమ్మాలని నిర్ణయించుకున్నారు.

**శేషాచలం అడవుల నుంచి..**

లోకేశ్వర్ రెడ్డి తిరుపతి జిల్లా శేషాచలం అడవుల్లోకి వెళ్లి అక్కడ ఉండే తెగకు చెందిన వారి నుంచి రెండు ఏనుగు దంతాలను కొన్నాడు. ఆ తరువాత ప్రసాద్‌ను వెంటబెట్టుకుని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో బుధవారం ఉదయం ఎల్బీనగర్ వద్దకు చేరుకున్నారు. ఈ మేరకు సమాచారం అందడంతో ఎస్వోటీ అధికారులు, అటవీ శాఖ సిబ్బందితో కలిసి దాడి చేశారు. వీరిని చూసి లోకేశ్వర్ రెడ్డి పారిపోగా ప్రసాద్ పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి 5.62 కిలోల బరువు ఉన్న రెండు ఏనుగు దంతాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. పరారీలో ఉన్న లోకేశ్వర్ రెడ్డి కోసం గాలిస్తున్నారు.